## కేటాయించిన తేదీల్లోనే సోయాలు తేవాలి

మద్నూర్, అక్టోబర్15: మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏవో రాజు, సొసైటీ సీఈవో బాబూరావు మంగళవారం పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే తూకం వేయాలని, రైతులు గ్రామాల వారీగా కేటాయించిన తేదీల్లో స్థానిక ఏఈవోల వద్ద టోకెన్లు తీసుకొని కేంద్రానికి సోయాలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు సౌమ్యశ్రీ, అనిల్, భాజన్న తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లోకి 8,500క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, అక్టోబర్ 15: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి మంగళవారం 8,500 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నదని ప్రాజెక్టు ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. అందులో ఐదు వేల క్యూసెక్కులను వరద గేట్ల ద్వార మంజీరానదిలోకి, 500 క్యూసెక్కులను ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టు పంటల కోసం విడుదల చేస్తున్నట్లు చెప్పారు. పాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1405.00 అడుగుల(17.802 టీఎంసీల)కు ప్రస్తుతం 1404.90 అడుగుల(17.658టీఎంసీల) నీరు నిల్వ ఉన్నదని ఆయన వివరించారు.

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన



క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న డీఎల్పీవో నాగరాజు

మద్నూర్/బిచ్కుంద, అక్టోబర్ 15: మద్నూర్‌లో పలు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను డీఎల్పీవో నాగరాజు మంగళవారం పరిశీలించారు. దరఖాస్తులకు సంబంధించిన సర్వే వివరాలను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో చేపడుతున్న సర్వేను పరిశీలించారు. మద్నూర్‌లో మొత్తం 350 దరఖాస్తులు వచ్చాయని డీఎల్పీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటనర్సయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్ తదితరులు ఉన్నారు. జుక్కల్‌లో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను మండల ప్రత్యేకాధికారి భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. నాలుగేండ్ల క్రితం చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో రాము తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు

రామారెడ్డి, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని పశువుల దవాఖాన వద్ద మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ రాంచందర్ కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 14వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేస్తామని తెలిపారు. రామారెడ్డి 228లో పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. పశువైద్య సిబ్బంది సంజయ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, నారాయణ, రమేశ్, ఆంజనేయులు, బాలమణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట ప్రత్యేకాధికారిణిగా ఎన్ఎన్‌వీ రత్నం



మండల ప్రత్యేకాధికారిణిగా బాధ్యతలను స్వీకరిస్తున్న ఏడీఏ రత్నం

నాగిరెడ్డిపేట, అక్టోబర్15: మండల ప్రత్యేకాధికారిణిగా ఎల్లారెడ్డి ఏడీఏ ఎన్ఎన్‌వీ రత్నం మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ప్రత్యేక అధికారిణిగా పని చేసిన లక్ష్మీప్రసన్న బదిలీపై వెళ్లారు. దీంతో ఆమె స్థానంలో ఏడీఏ రత్నంను నియమించగా.. బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, సుపరింటెండెంట్ వినోద్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

















